# గేయ కథలు

దాసరి చంద్రయ్య

# 1.రేచీకటి

## దాసరి చంద్రయ్య 1

అటక మీది గండుపిల్లి
ఆవులించి నిద్రలేచె
నాలుగువైపుల చూస్తూ
వళ్ళు విరుచుకొనసాగె

చీకటిపడుతూవుంది
ఆకలి పుడుతూవుంది
అందుకొరకు గండుపిల్లి
వేటకై లేచింది

2. తనకు కొంత దూరంలో

కనిపించెను ఒక ఎలుక

అడుగులోన అడుగువేస్తూ

కదిలింది గండుపిల్లి.

అదును చూసి దూకింది

నోటితోన పట్టింది.

పట్టినాక తెలిసింది

ఎలుక కాదు కొయ్య అని.

కొయ్యను పట్టిన పిల్లి

కొయ్యబారిపోయింది.

తన కళ్ళకుజబ్బు ఏదో

వచ్చెనని అనుకుంది.

3.

తరువాత ఒక రోజు
వైద్యుని కలిసింది పిల్లి.
తన బాధను వైద్యునితో
చెప్పింది తల్లడిల్లి.

పిల్లీ...ఓ గండుపిల్లీ
A విటమిను తక్కువయ్యి
నీ కళ్ళకు రేచీకటి
వచ్చింది తెలుసుకో
నయమిది కావాలంటే
కేరెట్టు తింటూ నడుచుకో.

# 2.ఎవరు గొప్ప?

**4.**

ఓ పెన్నూ ఓ పెన్సిలు
ఉన్నవి ఒక తరగతిలో
పెన్సిల్‌ను పెన్ను ఎపుడూ
చిన్నచూపు చూచును.

ఒక రోజున బడిలోన
పరీక్షను పెట్టిరి
అందమైన ఇంటిబొమ్మ
వేయమనుచు అడిగిరి.

5. పెన్సిలు పెన్నూ రెండూ

పరీక్షను రాసెను

పెన్ను కన్న పెన్సిల్‌కు

మార్కులెక్కువొచ్చెను.

పెన్సిల్‌కు మార్కులు

ఎలా ఎక్కువొచ్చెనో?

కారణం చెప్పమని

మాస్టారిని అడిగెను.

ఓ పెన్నూ...నీ బొమ్మ

శుభ్రంగా లేదుగా

బొమ్మంతా తప్పులుంటే

మార్కులెక్కువ రావుగా.

6. తప్పు జరిగిన చోట

సరిచేయ లేదుగా..

పెన్సిలు తప్పును తాను

సరిచేసి చూపెగా.

తప్పులు చేయుట సహజం

ఎవరికైన తప్పదు

తప్పు దిద్దుకొన్నవారే

పైపైకి పోదురు.

# 3. సాధనమున పనులు....

7.

వసంతకాలం వచ్చింది
వనమంతా పచ్చగ పెరిగింది.
అడవి జంతువులు ఆనందంతో
పండుగచేయాలనుకున్నాయి !

పాటల పోటీ జరిగింది
అందులో కోయిల గెలిచింది.
గెంతుల పోటీ జరిగింది
అందులో కప్ప గెలిచింది !

8. లాంగ్‌జంపు పోటీలో

చిరుతే మొదటన నిలిచింది.

షూటింగు పోటీ జరగంగా

అందులో గద్ద గెలిచింది !

చివరగ నృత్య పోటీలో

నాట్యమయూరి గెలిచింది.

నెమలి నాట్యం చూసిన వాళ్ళు

వేనోళ్ళ దానిని పొగిడారు !

నాట్య పోటీలో ఓడిన బాతును

కొందరు గేలి చేశారు

మరికొందరు జాలిగ చూశారు

నీకెందుకీ పోటీ అన్నారు !

9.

అప్పటినుంచి బాతు ఎప్పుడూ
నాట్య సాధనలో మునిగింది.
అనుకున్నది సాధించేవరకు
అలుపు కూడదని అనుకుంది !

వసంతకాలం వచ్చింది
మళ్ళీ పండగ జరిగింది
గెలిచెను బాతు నాట్యంలోన
ఓడెను నెమలి సాధన చేయక !

# 4.వానకోసం...

10.

హరిత వన రాజ్యాన్ని
పాలించెను ఒక రాజు
రాజ్యాన్ని రమణీయం
చేయనెంచెనొకరోజు !

వీధులను విశాలం
చేయనెంచి రాజు
ఇరుపక్కలనున్న
చెట్లను నరికించెను !

11. తన రాజ్యపౌరులకు
పక్కా ఇళ్ళ కొరకు
చుట్టువున్న చెట్లు నరికి
ఇటుకలు కాల్పించెను !

హరిత వన రాజ్యం
అందంగా వున్నది
మిద్దెలతో, మేడలతో
ముచ్చటగా వున్నది !

నెలకు మూడు వర్షాలు
పడుతుండే రాజ్యంలో
ఏళ్ళు దాటిపోతున్నా
వాన చుక్క పడలేదు !

12. ప్రజలంతా రాజ్య మొదలి

వలసలు పోతున్నారు

పాలుపోక రాజు, మంత్రీ

తికమక పడుతున్నారు !

రాజు ఓ ఋషిని కలిసి

పరిస్థితిని వివరించెను

యాగం చేయమని

ఋషి రాజుకు చెప్పెను !

ఓ మంచి రోజు చూసి

రాజు యాగం చేసెను

వరుణుడు యాగం నుంచి

ప్రత్యక్షమయ్యెను !

13. వరుణదేవుడు రాజుకు
ఓ పాత్రను ఇచ్చెను
దానిలోన పచ్చనైన
చిన్ని మొక్క ఉండెను !

రాజుగారు శ్రద్ధతో
చెట్లు నాటించెను
పెరిగి పెద్ద అగువరకు
పిల్లల వలె పెంచెను !

పచ్చని చెట్లుటవలన
స్వచ్ఛమైన గాలివచ్చె
వృక్షాలు ఉన్నందున
వర్షాలు బాగా కురిసె !

# 5.వాన పాము తెలివి

14. జోరున వర్షం కురిసింది
వాగూ,వంకా నిండింది
భూమి లోపలి వాన పాము
సంతసాన పైకొచ్చింది !
ఆనందంతో వానపాము
నీటిలో ఈదులాడింది
అప్పుడప్పుడు ఆవేశంతో
పిల్లి మొగ్గలూ వేసింది !

15. తిండి దొరకక అల్లాడుతూ
వచ్చిందటుగా ఓ కాకి
మిసమిసలాడుతూ పాకుతువున్న
వానపామును చూసింది !

వానపామును చూడగానే

కాకికి నోరు ఊరింది

వానపామును నోటకరచుకొని

ఓ చెట్టుపైన తను కూర్చుంది !

నోటిన వున్న వానపాము

సమయస్ఫూర్తితో యోచించి

కాకి నుంచి తప్పించుకోను

ఓ ఉపాయం పన్నింది !

16. కాకమ్మా ..! ఓ కాకమ్మా..!

నా పొట్టన ఉన్నదంతా మట్టి

నన్ను నీవు భోంచేస్తే

జబ్బు వచ్చి చనిపోతావ్

బాధ నటిస్తూ వానపాము

కాకమ్మతో తను చెప్పంగా

ప్రాణం మీద తీపితో కాకి

వానపమును వదిలింది !



# 6. ఎంత కష్టం ?!

వడివడిగా బడి నుండి

రంగడింటికొచ్చాడు

చంకలోని పుస్తకాలను

అరుగు మీదికిసిరాడు !

అమ్మా ! బువ్వంటే పెట్టు
ఆకలిగుందన్నాడు
అమ్మ ఇచ్చిన మినపట్టును
ఆడుకొంటూ తిన్నాడు !

18. పెరటిలోన తొట్టికాడ
చేయి కడుగుతుండంగా
ఎగురుతూ వాలింది
వెలుగు మీద తూనీగ !

తూనీగను పట్టుకోను
మెల్లగాను రంగడు
అడుగులోన అడుగువేస్తు
వెలుగు దరికి చేరాడు

దొరకలేదు తూనీగ

దొరకలేదు చేతికి

ఎగిరి ఎగిరి పోయింది

మరోమరో చోటికి !

19.

వెంటబడి వెంటబడి

పట్టెను తూనీగను

దారానికి రాయి కట్టి

తోకకు ముడివేసెను

రాయి బరువు మోయలేక

పడిలేస్తూ తూనీగ

ఎగరలేక ఎగురుతుంటే

రంగడు చిందేసెను

20. పొద్దుపోయి చీకటవగా

స్నానానికి అమ్మ పిలిచె

బుర్రు మంటూ రంగడు

బండిలాగ పోయెను

బువ్వతిని చదువుకొని

నిదురపోయె రంగడు

నిదురలోన కల రాగా

ఏడుస్తూ లేచెను !

కలలోన ఎవ్వరో

వింత మనుషులుండెను

రంగడి కాళ్ళకు వారు

కట్టిరినుప గుండును !

21. ఇనుప గుండు లాగలేక

బోర్లపడగ రంగడు

అది చూసి ఆ మనుషులు

పగలబడి నవ్విరి !

తూనీగతో తను ఆడిన

ఆట ఆట కాదని

తూనీగకు తను చేసిన

హింస గుర్తురొచ్చింది

అప్పటి నుండి రంగడు

ప్రాణులను ఎప్పుడూ

హింసించక దయతోను

మెలగసాగినాడు !

# 7. కోకిలమ్మ గూడు

22.

కాకి ఉన్న గూటి లోన
పుట్టింది కోకిలమ్మ
తన రెక్కలు పెరగగానే
ఎగిరింది అడవిలోన !

గింజలు, పురుగులు తింటూ
అడవిలోన ఆడుతుండే
ఇరుగు పొరుగులను చూస్తూ
పరిసరాలు చదువుతుండె !

23. రోజు జోజు గడవసాగె

కోకిలమ్మ పెరగసాగె

పెరిగి పెద్ద కాగానే

గుడ్లు పెట్టు సమయమొచ్చె !

గుడ్లు పెట్టడానికి

తాను గూడు కట్టదలిచె

సోమరితనము వలన

గూటి పనిని చాలించె !

పక్కనున్న కొమ్మపైన

ఉంది ఒక కాకి గూడు

కోకిలమ్మ అదును చూసి

అందులోన గుడ్డు పెట్టె !

24. మేత మేసి తిరిగి వచ్చి

కాకి తన గూడు చేరె

గూటిలోన గుడ్డు చూసి

ఆశ్చర్యమును పొందె !

ఆ గుడ్డును తీసి కాకి

నేలపైకి జారవిడిచె

నేలబడిన కోకిలమ్మ గుడ్డు

కాస్తా పగిలిపోయె !

తిరిగొచ్చిన కోకిలమ్మ

గుడ్డును చూసి గొల్లుమనె

సొంతగూడు లేకపోతె

వచ్చు వ్యథను తెలుసుకొనె !

25. తనకీ ఓ గూడుంటే
ఈ నష్టం ఉండదని
తలచి కోకిలమ్మ అపుడు
పుల్లా పుడకలు ఏరి
కష్టపడి గూడు కట్టి
సంతోషంగా ఉండె

# 8. అహంకారం

26.

మునగ చెట్టు, సన్నజాజి
ఓ తోటలో పెరుగుతుండె
మునగ కొమ్మనల్లుకొని
సన్నజాజి సాగుతుండె!

మునగ చెట్టు వేగంగా

చిగురులేసి పెద్దదయ్యె

సన్నజాజి చిన్నగా

మునగ చెట్టు వెంట నడిచె !

27. ఒక రోజు మునగ చెట్టు

సన్న జాజితో అంది

నేనన్నది లేకపోతే

నీవు నిలవలేవని !

ఆ మాటకు సన్నజాజి

చిన్నగాను నవ్వుకుంది

సృష్టించిన దేవుడికి

అన్నీ తెలుసులే అంది !

ఒక రోజు ఆకాశం
మబ్బులతో నిండింది
హోరుగాలి వీచింది
జోరువాన కురిసింది !

28.

హోరుగాలి ధాటికి
మునగ చెట్టె వణకసాగె
మునగ చెట్టుతో పాటు
సన్నజాజి ఊయలూగె !

వణికి వణికి మునగ చెట్టు
నడుము వరకు విరిగి పోయె
ఊయలూగి సన్నజాజి
వాలిపోయి పెరగసాగె !